క్లుప్తంగా

ఇష్టంగా చదువుకోవాలి



విద్యార్థులకు స్టేషనరీ పంపిణీ చేస్తున్న చైర్‌పర్సన్ మనూజారెడ్డి

మదనపల్లె : విద్యార్థులు కష్టపడి ఇష్టంగా చదువుకుని ఉన్నత స్థానాలకు ఎదగాలని మున్సిపల్ చైర్‌పర్సన్ మనూజారెడ్డి అన్నారు. గురువారం భారతమాత స్ఫూర్తి కేంద్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో అమ్మచెరువుమిట్ట మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మనూజారెడ్డి మాట్లాడుతూ..పట్టణంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్న భారతమాత స్ఫూర్తి కేంద్రం ట్రస్ట్ సభ్యులు డి.ఆర్.జగదీష్, పెరవలి శ్రీనివాసులు, గోవర్ధన్‌లను అభినందించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ ముబీనా, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గుండెపోటు బాధితులకు వైద్య సదుపాయం



సెమీ సిస్టమ్‌ను పరిశీలిస్తున్న డాక్టర్ వెంకట్రామయ్య

తంబళ్లపల్లె : స్థానిక వైద్య విధాన పరిషత్ ప్రభుత్వ ఆసుపత్రి (సీహెచ్‌సీ)లో గుండెపోటు బాధితులకు అత్యవసర పరిస్థితులలో పరీక్షలు నిర్వహించేందుకు సెమీ వైద్య సదుపాయం అందుబాటులో ఉన్నట్లు మెడికల్ ఆఫీసర్ వెంకట్రామయ్య తెలిపారు. గురువారం సెమీ సిస్టమ్ చాంబర్‌ను ఆయన ప్రారంభించారు. ఇందులో ఈసీజీ సౌకర్యం ఉండడంతో గుండెపోటు గురైన వారికి అత్యవసర పరీక్షలతో వైద్య చికిత్సలు అందించే అవకాశం ఉందన్నారు. మరింత అత్యవసర వైద్యం అవసరమైతే సకాలంలో పెద్ద ఆసుపత్రులకు రెఫర్ చేసే వీలుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు తేజశ్వి, విక్రాంత్‌రెడ్డి, ఐసీటీసీ కౌన్సిలర్ చంద్రమోహన్, ఎల్‌టీ బాలాజీ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఇన్‌చార్జి డీవైఈఓగా పురుషోత్తం



పురుషోత్తంను అభినందిస్తున్న ఉపాధ్యాయ సంఘ నాయకులు

మదనపల్లె సిటీ: మదనపల్లె ఇన్‌చార్జి ఉప విద్యాశాఖ అధికారిగా డీఈఓ శ్రీరాం పురుషోత్తం గురువారం బాధ్యతలు తీసుకున్నారు. ఇక్కడ పని చేసిన డీవైఈఓ క్రిష్ణప్ప ప్రొద్దుటూరుకు బదిలీ అయ్యారు. దీంతో డీఈఓ పురుషోత్తంకు ఇన్‌చార్జిగా బాధ్యతలు అప్పగించారు. డీఈఓ పురుషోత్తంకు ఎంఈఓ పద్మావతి, ఎస్‌టీయు నాయకులు మధుసూదన్, షరాఫత్ తదితరులు అభినందించారు.

బాధితులకు చెక్కుల పంపిణీ



చెక్కును అందజేస్తున్న డీఎం ఆర్‌సీ నిరంజన్

మదనపల్లె సిటీ : మదనపల్లె ఆర్టీసీ–2 డిపోలో పని చేసిన అసిస్టెంట్ డిపో మేనేజర్ వి.శివప్రసాద్ భార్య పార్వతి, ఏడీసీగా పని చేసిన ఏడీసీ కె.సుభాన్ భార్య కె.రోహిణిలకు గురువారం డీఎం ఆర్‌సి నిరంజన్ ఇన్సూరెన్సు స్కీం కింద ఒక్కొక్కరికి రూ.7,00,100 చెక్కులను అందజేశారు. కోవిడ్ కారణంగా 2021లో వారిద్దరూ మృతి చెందారు. కార్యక్రమంలో ఏడీఎం అప్పిరెడ్డి, సీఐ గీతా, సిబ్బంది పాల్గొన్నారు.

గృహసారథి సేవలు ప్రశంసనీయం

కలకడ : కోన గ్రామ గృహసారథి నాగరాజ సేవలు ప్రశంసనీయమని ఎంపీపీ శ్రీదేవి, ప్రత్యేక ఆహ్వానితురాలు సరళ, మండల ఆర్‌బీకే చైర్మన్ చింతకుంట హరినాథరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని కోన గ్రామంలో నాగరాజ మృతదేహాన్ని వారు సందర్శించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు మాధవరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, రవీంద్ర, రామ్మోహన్, వెంకటేశ్వర తదితరులు పాల్గొన్నారు.

వయోవృద్ధుల సమస్యలు పరిష్కరించాలి

మదనపల్లె సిటీ: వయో వృద్ధుల సమస్యలు పరిష్కరించాలని మహిళా,శిశు సంక్షేమశాఖ మంత్రి ఉషశ్రీచరణ్‌ను ఏపీ సీనియర్ సిటిజెన్స్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మునిగోపాలకృష్ణ, అన్నమయ్య జిల్లా గౌరవ అధ్యక్షులు వై.ఎస్.మునిరత్నం కోరారు. గురువారం అమరావతిలోని వెలగపూడిలో మంత్రిని కలిసి వినతిపత్రం అందజేశారు.

జగనన్న ఆరోగ్య సురక్ష చరిత్రాత్మకం

మదనపల్లె : జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం చారిత్రాత్మకమని, ఆరోగ్యరంగంలో విప్లవాత్మకమైనదిగా నిలుస్తుందని ఎంపీపీ రెడ్డెమ్మ, ఎంపీడీఓ భానుప్రసాద్ అన్నారు. గురువారం మండలంలోని చీకలబైలు పంచాయతీలో జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంప్‌ను ఎంపీపీ రెడ్డెమ్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ కనీవినీ ఎరుగని రీతిలో పరిపాలన, వైద్యాన్ని ప్రజల గడప వద్దకు తీసుకెళ్లిన ఘనత సీఎం వైఎస్ జగన్‌కే దక్కుతుందన్నారు. ఎంపీడీఓ భానుప్రసాద్ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపుల్లో వైద్యపరీక్షలతో పాటుగా అవసరమైన వారికి ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా మెరుగైన చికిత్స, మందులు అందించడం జరుగుతుందన్నారు. క్యాంపులో ఐసీడీయస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన న్యూట్రిషన్ స్టాల్ ప్రజలను ఆకట్టుకుంది. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు వెలుగుచంద్ర, సర్పంచ్ దండుకరుణాకర్‌రెడ్డి, చీకలబైలు బాబురెడ్డి, మార్కెట్‌కమిటీ డైరెక్టర్ తట్టిశ్రీనివాసులురెడ్డి, వైద్యులు స్వాతిప్రియాంక, ఝాన్సీలక్ష్మి, సుభాని, సులేమాన్, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.



మదనపల్లె : మందులు, ఆరోగ్యశ్రీ కార్డును అందిస్తున్న ఎంపీపీ, ఎంపీడీఓ

1361 మందికి చికిత్సలు

రామసముద్రం : రామసముద్రం మండలం కుదురుచీమనపల్లెలో గురువారం జరిగిన జగనన్న సురక్షా కార్యక్రమంలో ఓపీ 1361 మంది పాల్గొనడం గర్వించదగ్గ విషయమని ఎంపీపీ కుసుమకుమారి, వైస్ ఎంపీపీ రమణారెడ్డిలు తెలిపారు. జగనన్న సురక్ష పేద ప్రజలకు మంచి ఆసరాగా నిలిచిందన్నారు. అనంతరం అంగన్‌వాడీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆహారధాన్యాల ప్రదర్శన, రోగులకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లాఎగ్జిక్యూటివ్ మెంబరు కృష్ణారెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ కేశవరెడ్డి, మాజీ కన్వీనర్ భాస్కర్‌గౌడు, సర్పంచ్ శ్రీనివాసులురెడ్డి, వైద్యాధికారులు లీలా, నూరుల్లా, ఎంపీడీవో నారాయణస్వామి, డీటీ శ్రీనివాసులురావు, నాయకులు, వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అందరికీ ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

కలికిరి: పేద ప్రజలందరి ఆరోగ్యమే లక్ష్యంగా ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని రూపొందించిందని డీపీఎంఓ డాక్టర్ లోకవర్ధన్ అన్నారు. మండలంలోని కలికిరి గ్రామ పంచాయతీ పరిధి కలికిరి–3 సచివాలయంలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపు నిర్వహించారు. సమావేశానికి హాజరైన ఆయన మాట్లాడుతూ ప్రతి సచివాలయం పరిధిలో ముందుగా ఇంటింటి సర్వే నిర్వహించి అనారోగ్యంతో బాధపడుతున్న వారికి టోకెన్‌లు ఇచ్చి, క్యాంప్‌లకు తరలించడం జరుగుతోందన్నారు. ఈ మేరకు వైద్య సిబ్బంది, వలంటీర్ల కృషి అభినందనీయమన్నారు. క్యాంప్‌లో మొత్తం 196 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, 20 మందిని మెరుగైన వైద్యం కోసం రెఫర్ చేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ నూర్జహాన్, జెడ్పీటీసీ సభ్యురాలు పద్మజ, ఎంపీడీఓ గంగయ్య, తహశీల్దారు భాగ్యలత, సర్పంచ్ ప్రతాప్‌రెడ్డి, వైద్యాధికారులు చిన్నరెడ్డెప్ప, కావ్యగంధ, హిమబిందు తదితరులు పాల్గొన్నారు.

ఆస్తి, డబ్బు కంటే ఆరోగ్యమే మిన్న

తంబళ్లపల్లె: ప్రజలకు ఆస్తి, డబ్బు కంటే ఆరోగ్యమే మిన్న అని, ఆరోగ్యం ఉంటే ఆస్తులు, డబ్బులు సంపాదించే అవకాశం ఉంటుందని ఎంపీడీవో సురేంద్రనాథ్ తెలిపారు. గురువారం కొటాల గ్రామ సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంపును నిర్వహించారు. డాక్టర్లు అనుపమ, మునికుమార్‌లు పలు రకాల పరీక్షలతో వైద్య చికిత్సలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు చిట్టిరెడ్డి, చెన్నకేశవరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు రామక్రిష్ణ, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ నారాయణరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చౌడేశ్వర్, సర్పంచుల సంఘం అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి, ఎంఈవో నాగసుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఉచితంగా వైద్య సేవలు

కలకడ : పేదల ఆరోగ్యం కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్నట్లు ఎంపీపీ శ్రీదేవి, సింగల్‌విండో అధ్యక్షులు వెంకట్రమణరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని దిగవపాళ్యెం సచివాలయం పరిధిలో జగనన్న ఆరోగ్యసురక్ష శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి రవిచంద్రబాబు, కన్వీనర్ కమలాకర్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షులు ఈశ్వర్‌నాయుడు, కుమార్ నాయుడు, సర్పంచ్ మంజుల, సచివాలయ కన్వీనర్ మోహన్‌రాజ్, వైఎస్సార్‌సీపీ ఎస్టీ సెల్ రాయలసీమ కార్యదర్శి డాక్టర్ సురేష్‌నాయక్, పంచాయతీ కార్యదర్శులు శివాజీ, జయచంద్ర, బాలక్రిష్ణ, ఐసిడిఎస్ యశోదరాణి పాల్గొన్నారు.

ఇంటి వద్దకే వైద్య సేవలు

వాల్మీకిపురం : ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేరిట ప్రభుత్వ అధికారులు, వైద్యులు ప్రజల ఇంటి వద్దకే వచ్చి వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులను పంపిణీ చేస్తున్నట్లు మండల స్పెషల్ ఆఫీసర్ శివరామమూర్తి అన్నారు. గురువారం మండలంలోని విఠలం గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలందరూ వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చునన్నారు. అనంతరం గ్రామంలో 250 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో షబ్బీర్ అహ్మద్, తహశీల్దార్ ఫిరోజ్‌ఖాన్, సర్పంచ్ శ్వేత, సుధారాణి, సెక్రటరీ రజిత, పాండు, నాయకులు రవీంద్రారెడ్డి, మోహన్‌రెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పేదలకు వరం

కేవీపల్లె : జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేదలకు వరం లాంటిదని ఎంపీడీవో ఉపేంద్రరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని సొరకాయలపేట పంచాయతీ మిన్నంరెడ్డిగారిపల్లెలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయాల మండల కన్వీనర్ సతీష్‌రెడ్డి, సర్పంచ్ సుజాత, ఎంపీటీసీ బంగారమ్మ, ఈవోపీఆర్‌డీ గఫూర్, నాయకులు సంజీవరెడ్డి, విజయకుమార్‌రెడ్డి, రమణారెడ్డి, అమరనాథ తదితరులు పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

గుర్రంకొండ : జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ ఖాజాబీ, మండల సచివాలయాల కన్వీనర్ చింతిర్ల నాగేంద్ర అన్నారు. గురువారం మండలంలోని సంగసముద్రం గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష పథకంకు సంబంధించి వైద్య శిబిరం నిర్వహించారు. పంచాయతీ పరిధిలోని 270 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆయా రకాల జబ్బులకు సంబంధించి ఆపరేషన్లు అవసరమైన వారికి తిరుపతి ఆస్పత్రులకు సిఫార్సులు చేశారు. రోగులకు అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కంటి అద్దాలను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక ఆహ్వానితులు అప్పల్ల, ఎంపీడీవో వెంకటేశులు, ఈవోపీఆర్‌డీ బ్రహ్మానందరెడ్డి, వైద్యాధికారులు రవీంద్ర, చైతన్య, సులోచన, సర్పంచ్ మంగళాంబలు పాల్గొన్నారు.

నేడు రాపూరివాండ్లపల్లిలో..

పెద్దతిప్పసముద్రం : మండలంలోని రాపూరివాండ్లపల్లి సచివాలయ పరిధిలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరుగును. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ మహమూద్, జెడ్పీటీసీ శివన్న, జేసీఎస్ కన్వీనర్ డ్రిప్ రమణ, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు గణపతిరెడ్డి కోరారు.



రామసముద్రం : జగనన్న సురక్ష పోస్టర్లు ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు



కలికిరి: మాట్లాడుతున్న డీపీఎంఓ డాక్టర్ లోకవర్ధన్



గుర్రంకొండ : వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న ఆరోగ్య శాఖ అధికారులు



కేవీపల్లె : మిన్నంరెడ్డిగారిపల్లెలో నిర్వహిస్తున్న వైద్య శిబిరం



కలకడ : జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఎంపీపీ శ్రీదేవి



తంబళ్లపల్లె: మాట్లాడుతున్న ఎంపీడీవో సురేంద్రనాథ్



వాల్మీకిపురం : మాట్లాడుతున్న స్పెషల్ ఆఫీసర్ శివరామమూర్తి

నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం

నిమ్మనపల్లె : మదనపల్లె నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్నామని ఎమ్మెల్యే నవాజ్‌బాషా అన్నారు. గురువారం మండలంలోని నిమ్మనపల్లె పంచాయతీ అగ్రహారం రోడ్డు నుంచి కొత్తపల్లె, బోడుమల్లయ్యగారిపల్లె మీదుగా తురకపల్లె వరకు రూ.1.28 కోట్లతో 1.8 కి.మీ.ల నూతన రోడ్డు నిర్మాణ పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కుల, మత, వర్గ, ప్రాంతాలకు అతీతంగా అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పాలన అందిస్తున్నారని తెలిపారు. అదే బాటలో నియోజకవర్గంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డి పూర్తి సహాయ సహకారాలతో అంతర్గత రోడ్ల అభివృద్ధికి మూడు విడతలుగా నిధులు మంజూరయ్యాయన్నారు. అందులో భాగంగా మొదటి విడతలో నిమ్మనపల్లె మండలానికి 13.7 కోట్ల రూపాయల నిధులతో 10 పనుల ద్వారా 23 కిలోమీటర్ల అంతర్గత రోడ్ల నిర్మాణం పూర్తి చేశామన్నారు. మూడో విడతలో 22 పనులకు గాను 27.14 కోట్లతో 37 కిలోమీటర్ల దూరం నిర్మాణానికి పనులు కొనసాగుతున్నాయన్నారు. డిసెంబర్ చివరికి పనులు పూర్తి చేస్తామన్నారు. అదే విధంగా మదనపల్లె–నిమ్మనపల్లె డబుల్ రోడ్డు నిర్మాణం త్వరలోనే ప్రారంభమవుతుందన్నారు. రెండు విడతల్లో జరగనున్న పనులతో నిమ్మనపల్లె మండలంలో అంతర్గత రోడ్ల నిర్మాణం వంద శాతం పూర్తవుతుందన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధి, పేదలకు అందుతున్న సంక్షేమం చూసి ప్రతిపక్షాలు తమకు రోజులు చెల్లిపోయాయనే అక్కసుతో ప్రజా ప్రభుత్వంపై పసలేని ఆరోపణలు చేస్తున్నాయన్నారు. స్కిల్‌స్కామ్ కేసులో అవినీతి చేసి ఆధారాలతో సహా దొరికితే, సీఐడీ అధికారులు చంద్రబాబును అరెస్ట్ చేస్తే నిజాయితీని నిరూపించుకోవాల్సింది పోయి వైఎస్సార్ సీపీపై ఆరోపణలు చేయడం టీడీపీ నాయకులకు తగదన్నారు. ప్రతిపక్షాలు ఎన్ని అసత్యాలు ప్రచారం చేసినా, ఎల్లో మీడియా ఎన్ని తప్పుడు రాతలు రాసినా 2024లో జరగనున్న ఎన్నికల్లో మళ్లీ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం గెలవడం ఖాయమని, జగనన్న ముఖ్యమంత్రిగా రావడం తథ్యమన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శేషగిరిరావు, సింగిల్‌విండో అధ్యక్షులు రెడ్డిశేఖర్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షులు కే.సదాశివరెడ్డి, సర్పంచ్ ఉషారాణి, సీనియర్ నాయకులు రమణారెడ్డి, బాబురెడ్డి, నరేంద్రరెడ్డి, శశిధరరెడ్డి, మహమ్మద్‌రఫీ, రమణారెడ్డి, నవీన్, గంగాధర, గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



నూతన రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే నవాజ్‌బాషా, వైఎస్సార్‌సీపీ నాయకులు

శ్రీరెడ్డెమ్మకొండను అభివృద్ధి చేస్తాం

గుర్రంకొండ : మండలంలోని చెర్లోపల్లె గ్రామంలో వెలసిన శ్రీ రెడ్డెమ్మకొండ ఆలయాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని ఆలయ కమిటి మాజీ చైర్మన్ నరసింహరెడ్డి అన్నారు. గురువారం దద్దాలవారిపల్లె నుంచి శ్రీ రెడ్డెమ్మకొండ ఆలయం వరకు తారురోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా భక్తులకు సరైన రోడ్డు మార్గం లేక ఇబ్బంది పడేవారన్నారు. రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డిలు చొరవ తీసుకొని దద్దావారి పల్లె నుంచి ఆలయం వరకు ఒకటిన్నర కిలోమీటర్ల మేరకు నూతన తారు రోడ్డు నిర్మాణానికి రూ.1.80 కోట్ల నిధులు మంజూరు చేశారన్నారు. ఇంకా ఎన్నో అభివృద్ధి పనులు త్వరలోనే చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో మంజుల, మండల సచివాలయాల కన్వీనర్ నాగేంద్ర, మండల ప్రత్యేక ఆహ్వానితులు అప్పల్ల, నాయకులు రెడ్డెప్పరెడ్డి, బాబునాయడులు పాల్గొన్నారు.



రోడ్డు నిర్మాణ పనుల భూమిపూజ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు

వన్యప్రాణుల సంరక్షణ అందరి బాధ్యత

నిమ్మనపల్లె : వన్యప్రాణులను సంరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ సుధాకర్ అన్నారు. గురువారం ముష్టూరు కేజీబీవీ విద్యాలయంలో వన్యప్రాణుల సంరక్షణ వారోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మానవ మనుగడలో అడవుల పరిరక్షణ, వన్యప్రాణుల సంరక్షణ ముఖ్యమన్నారు. ఈ అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించి ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ చంద్రాయుడు, పీఎస్ఎస్ చైర్మన్ కొనగాళ్లరమణ, ఎఫ్‌డీఓ శోభారాణి, వరదారెడ్డి, సుబ్బలక్ష్మి, ఏబీఓలు హరిశంకర్‌రెడ్డి, జ్యోతి, శేఖర్, ప్రిన్సిపాల్ జరీనాబేగం తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ సుధాకర్

పీలేరును మరింత ప్రగతి పథంలో నడిపిస్తాం

పీలేరు : పీలేరును మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తామని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. గురువారం స్థానిక గ్రామ పంచాయతీ ఆవరణలో పీలేరు సర్పంచ్‌గా జీనత్‌షఫీ ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన అనంతరం పీలేరులో అభివృద్ధి పనులు పరుగులు తీస్తున్నాయని తెలిపారు. వందపడకల ఆస్పత్రి నిర్మాణం, స్మశాన వాటికలు, పార్కులు, 40 ఆర్‌వో ప్లాంట్లు ఏర్పాటు, రెండు ఆర్‌వోబీ నిర్మాణాలు, బైపాస్ రోడ్డు, పలు వీధుల్లో సీసీ రోడ్లు, మరుగునీటి కాలువల నిర్మాణాలు జరిగాయని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో పీలేరు ఏ మాత్రం అభివృద్ధికి నోచుకోలేదని చెప్పారు. ముఖ్యమంత్రి జగనన్న సారథ్యంలో అన్ని వర్గాల అభివృద్ధే లక్ష్యంగా సంక్షేమ పథకాలు అమలు జరుగుతున్నట్లు తెలిపారు. పేదలందరికీ ఇళ్లు కార్యక్రమంలో ఇప్పటికే 10 వేల ఇళ్ల పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఇంకా రెండు వేల పట్టాలు ఇవ్వడానికి సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే సమక్షంలో పంచాయతీ సర్పంచ్‌గా జీనత్‌షఫీ ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే జి.వి. శ్రీనాథరెడ్డి సహకారంతో పీలేరును మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎండీసీ డైరెక్టర్ హరీష్‌రెడ్డి, ఎంపీపీ కంభం సతీష్‌రెడ్డి, జెడ్పీటీసీ రత్నశేఖర్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ యల్లయ్య, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ దండు జగన్‌మోహన్‌రెడ్డి, నాయకులు ఎ.ఎస్. హుమయూన్, మహిత, నాగరాజమ్మ, హరిత, చలపతి, మస్తాన్, ఆనంద్, ఉదయ్, షాకీర్, అత్తార్ కాలేషా, మస్తాన్, జావిద్, సునీల్‌రెడ్డి, కాలనీ చిన్న పాల్గొన్నారు.



సర్పంచ్‌గా బాధ్యతలు స్వీకరించిన జీనత్‌షఫీని సన్మానిస్తున్న నాయకులు, ప్రజాప్రతినిధులు

నేడు పీటీఎంలో జగనన్నకు చెబుదాం


పెద్దతిప్పసముద్రం : స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం జగనన్నకు చెబుదాం కార్యక్రమం జరుగుతుందని ఎంపీడీవో గిరిధర్ రెడ్డి తెలిపారు. జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డితోపాటు అన్ని శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులు పాల్గొనే ఈ కార్యక్రమంలో ప్రజా సమస్యలు ఏమైనా ఉంటే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురావాలని ఎంపీడీవో సూచించారు.

నేడు గడపగడపకు మన ప్రభుత్వం

కలికిరి: కలికిరి మేజర్ పంచాయతీ పరిధిలో పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం 6 గంటల నుంచి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ప్రారంభమవుతుందని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రమేష్‌కుమార్‌రెడ్డి తెలిపారు. కలికిరి–2 గ్రామ సచివాలయం పరిధిలోని ఇందిరమ్మ కాలనిలో జరుగు కార్యక్రమానికి మండలంలోని వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు హాజరవ్వాలని ఆయన కోరారు.

నవ సమాజ నిర్మాతలు.. ఉపాధ్యాయులు

మదనపల్లె సిటీ : ఉపాధ్యాయులు నవ సమాజ నిర్మాతలని స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం సుబ్బారెడ్డి అన్నారు. గురువారం స్థానిక పాఠశాలలో ప్రపంచ ఉపాధ్యాయుల దినోత్సవాన్ని పురస్కరించుకుని 40 సంవత్సరాలు ఉపాధ్యాయ వృత్తిలో సర్వీసు పూర్తి చేసుకున్న టీచర్లు పద్మావతి, పుణ్యవతిలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఫణీంద్ర, నాగరాజ,వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



మదనపల్లె సిటీ : మాట్లాడుతున్న సన్మాన గ్రహీత ఉపాధ్యాయురాలు పద్మావతి

- మదనపల్లె జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఇంగ్లీషు, హిందీ బోధిస్తున్న ఉపాధ్యాయులు మహమ్మద్‌ఖాన్, ముబారక్‌బాషలు రాజంపేట, కడప పార్లమెంట్ పరిధిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికై గురువారం కడపలోని జెడ్పీ సమావేశపు మందిరంలో కడప, చిత్తూరు జెడ్పీ చైర్మన్‌లు ఆకేపాటి అమరనాథరెడ్డి, శ్రీనివాసులు చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు.

పీలేరు : స్థానిక జెడ్పీ బాలికోన్నత పాఠశాలలో జీవ శాస్త్ర ఉపాధ్యాయునిగా పని చేస్తున్న జానం సుజాతకు జోనల్ స్థాయి బెస్ట్ టీచర్ అవార్డు లభించింది.

వాల్మీకిపురం: స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో హెచ్‌ఎంగా పని చేస్తున్న శ్రీదేవి ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపికైంది.

తంబళ్లపల్లె : మండలంలో ఉత్తమ ఉపాధ్యాయులుగా కస్తూరిబా బాలికల పాఠశాల ఇంగ్లీష్ టీచర్ ఆలియాబేగం, తూర్పు దళితవాడ ప్రాథమిక పాఠశాల టీచర్ సాంబశివలు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి అభినందించారు.